



# మనం

చిత్తూరు | తిరుపతి

4

3-6-2026 బుధవారం





# మెగా డీఎస్సీపై వైసీపీ నేతల తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మరు.



## వైసీపీకి డీఎస్సీ గురించి మాట్లాడే నైతిక హక్కే లేదు
## శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి.

శ్రీకాళహస్తి, జూన్ 02,మనం న్యూస్.

మెగా డీఎస్సీ నియామకాలపై వైసీపీ నేతలు చేస్తున్న తప్పుడు ఆరోపణలు, దుష్ప్రచారాలను శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఒక్క మెగా డీఎస్సీ కూడా నిర్వహించకుండా, "జాబ్ క్యాలెండర్" పేరుతో నిరుద్యోగ యువతను మోసం చేసిన నాయకులు నేడు డీఎస్సీపై మాట్లాడటం హాస్యాస్పదమన్నారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి సంతకం మెగా డీఎస్సీపైనే చేశారని గుర్తుచేశారు. కేవలం 148 రోజుల్లోనే 15,941 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి, వేలాది మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు.

మెగా డీఎస్సీ ప్రక్రియను అడ్డుకునేందుకు జగన్ రెడ్డి అండ్ కో ప్రోత్సాహంతో 241 వరకు కోర్టు కేసులు వేయించినప్పటికీ, ప్రభుత్వం ఎక్కడా వెనక్కి తగ్గకుండా పూర్తి పారదర్శకంగా, చట్టబద్ధంగా నియామకాలను పూర్తి చేసిందన్నారు. దేశంలోనే అత్యంత విశ్వసనీయమైన సంస్థ టీసీస్ ఐ ఓ ఎన్ ఆధ్వర్యంలో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీట్ ) విధానంలో అత్యంత పారదర్శకంగా పరీక్షలు నిర్వహించడంతో కోర్టులు సైతం నియామకాలపై ఎలాంటి అభ్యంతరం వ్యక్తం చేయలేదని చెప్పారు.అభ్యర్థుల మెరిట్ జాబితాలు, ర్యాంకులు, రిజర్వేషన్ల అమలు, ఎంపిక ప్రక్రియకు సంబంధించిన అన్ని వివరాలను బహిరంగంగా వెబ్‌సైట్‌లో ఉంచి పూర్తి పారదర్శకత పాటించామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ, మహిళలు, దివ్యాంగుల రిజర్వేషన్ల అమలులో కూడా ప్రభుత్వం అత్యంత నిబద్ధతతో వ్యవహరించిందన్నారు.అయితే ప్రస్తుతం కడప జిల్లాలో వైసీపీ నేతలు రవీంద్రనాథ్ రెడ్డి, రామచంద్రారెడ్డి, ఆదిత్య రెడ్డి తదితరులు డీఎస్సీ పేరుతో దొంగ ధర్నాలు, రాజకీయ డ్రామాలకు తెరలేపడం వారి నిరాశకు నిదర్శనమని ఎద్దేవా చేశారు. తమ పార్టీ ఉనికిని కాపాడుకోవడం కోసం నిరుద్యోగ యువత పేరును వాడుకుంటూ మరోసారి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారుగతంలో ఉద్యోగాలు ఇవ్వలేకపోయిన వైసీపీ నాయకులు ఇప్పుడు ఉద్యోగాలు పొందిన యువత తరఫున మాట్లాడుతున్నట్లు నటిం చడం ప్రజలను మోసం చేసే మరో నాటకమని అన్నారు. నిరుద్యోగుల భవిష్యత్తుతో రాజకీయాలు చేయడం, ఉపాధ్యాయులను రెచ్చగొట్టడం, అసత్య ప్రచారాలతో గందరగోళం సృష్టించడం వెంటనే మానుకోవాలని హెచ్చరించారు .జగన్ రెడ్డి దర్శకత్వంలో జరుగుతున్న ఈ రాజకీయ విన్యాసాల వెనుక ఉన్న అసలు ఉద్దేశ్యాన్ని రాష్ట్ర యువత స్పష్టంగా గుర్తిస్తోందని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అన్నారు. వైసీపీ గత ఐదేళ్ల వైఫల్యాలు, నిరుద్యోగ యువత పట్ల చేసిన అన్యాయాన్ని ప్రజలు మర్చిపోలేదని, తప్పుడు ప్రచారాలతో రాజకీయ లబ్ధి పొందాలన్న ప్రయత్నాలకు రాష్ట్ర ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని స్పష్టం చేశారు.ఉద్యోగాలు ఇవ్వకుండా యువతను మోసం చేసిన వైసీపీకి, ఉద్యోగాలు ఇచ్చిన ప్రభుత్వాన్ని ప్రశ్నించే అర్హత లేదు. మెగా డీఎస్సీ విజయాన్ని చూసి వైసీపీ నేతలు రాజకీయ అసూయతో తప్పుడు ప్రచారాలకు దిగుతున్నారన్నారు.

# కాణిపాకం హుండీ ఆదాయం
# 2,11,98,696 రూపాయలు



పూతలపట్టు కానిపాకం జూన్ 2 మనం న్యూస్

శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం నందు మంగళవారం 25 రోజులు గాను హుండీ లెక్కించగా 2 కోట్ల 11 లక్షల 98 వేల 696 రూపాయలు ఆదాయం వచ్చినట్లు కాణిపాకం ఈవో పెంచల కిషోర్ తెలియజేశారుబంగారం :28.గ్రాములవెండి :870 గ్రాములుగో సంరక్షణ హుండీ ద్వారా -18,241 రూపాయలు.నిత్య అన్నదానం హుండీ ద్వారా - 2,48,609 రూపాయలు.ఫారిన్ కరెన్సీయు ఎస్ 334. డాలర్స్ కెనడా 30 డాలర్స్.యూఏఈ150. డ్రీమ్స్ సింగపూర్- 12. డాలస్ మలేషియా 53. రింగ్ గట్స్ఆదాయం వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధి కారపెంచల కిషోర్ తెలిపారుఈ హుండీ లెక్కింపులో పాల్గొన్నవారు, డిఈఓ సాగర్ బాబు, చిత్తూరు అసిస్టెంట్ కమిషనర్ చిట్టెమ్మ, ఏఈఓలు - ఎస్వి కృష్ణారెడ్డి, రవీంద్రబాబు, హరిమాధవరెడ్డి, ప్రసాద్, ధనంజయ, సిఎఫ్ఓ నాగేశ్వరరావు, పర్యవేక్షకులు - కోదండపాణి, శ్రీధర్ బాబు, దేవస్థానం సిబ్బంది, సేవకులు, యూనియన్ బ్యాంక్కాణిపాకంశాఖ, సేవకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ పనుల పురోగతిపై టీటీడీ అదనపు ఈవో సమీక్ష

తిరుమల, జూన్ 02, మనం న్యూస్:

టీటీడీ అదనపు ఈఓ సి.హెచ్ వెంకయ్య చౌదరి మంగళవారం ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో తిరుమలలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను సమీక్షించారు.ఈ సమావేశం శ్రీ పద్మావతి అతిధి భవనంలోని సుధర్మ సమావేశ మందిరంలో జరిగింది. ఇందులో భాగంగా ఆయన సివిల్, ఎలక్ట్రికల్, వాటర్ వర్క్సుకు సంబంధించిన పనుల పురోగతిని సంబంధించిన డిజైన్లను కూడా పరిశీలించారు

# మత్తుకు దూరంగా ఉండండి భవిష్యత్తును కాపాడుకోండి

- గంజాయి నిర్మూలనకు తిరుపతి జిల్లా పోలీసుల ప్రత్యేక కార్యాచరణ.
- జిల్లా వ్యాప్తంగా "మెగా గంజాయి టెస్టింగ్" కార్యక్రమాల నిర్వహణ.
- గంజాయి వినియోగదారులను గుర్తించి కౌన్సిలింగ్ ద్వారా మార్పుకు చర్యలు.
- యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కల్పిస్తున్న పోలీసులు.
- "డ్రగ్స్ ఫ్రీ తిరుపతి జిల్లా" లక్ష్యంతో నిరంతర చర్యలు.




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ డీజీపీ శ్రీ హరీష్ కుమార్ గుప్తా ఐపిఎస్., గారి ఆదేశాల మేరకు, తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., గారి పర్యవేక్షణలో జిల్లా వ్యాప్తంగా గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీస్ శాఖ విస్తృత చర్యలు చేపడుతోంది. యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడటం, సమాజాన్ని మత్తు రహితంగా తీర్చిదిద్దడం లక్ష్యంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా తిరుపతి జిల్లా పరిధిలోని ప్రతి సబ్ డివిజన్‌లో సంబంధిత డీఎస్పీల ఆధ్వర్యంలో "మెగా గంజాయి టెస్టింగ్" కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. అనుమానిత ప్రాంతాలు, పరిశ్రమలు, కార్మికుల సమూహాలు మరియు ఇతర గుర్తించిన ప్రదేశాలలో గంజాయి పరీక్షలు నిర్వహిస్తూ, మత్తు పదార్థాల వినియోగాన్ని గుర్తించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు.గంజాయి పరీక్షల్లో పాజిటివ్‌గా గుర్తించిన వ్యక్తులకు కేవలం చట్టపరమైన చర్యలకే పరిమితం కాకుండా, వారి జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావాలనే ఉద్దేశంతో కౌన్సిలింగ్ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు. మత్తు పదార్థాల వల్ల కలిగే ఆరోగ్య, కుటుంబ, ఆర్థిక మరియు సామాజిక దుష్పరిణామాలపై అవగాహన కల్పిస్తూ వారిని సన్మార్గంలోకి తీసుకురావడానికి పోలీసులు కృషి చేస్తున్నారు.ఈ నేపథ్యంలో నేడు శ్రీకాళహస్తి సబ్ డివిజన్ పరిధిలో, డీఎస్పీ గారి పర్యవేక్షణలో, తొట్టంబేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని కజారియా ఫ్యాక్టరీ మరియు వి-ఫార్మ్ పరిశ్రమల కార్మికులకు మెగా గంజాయి టెస్టింగ్ కార్యక్రమం నిర్వహించబడింది. ఎస్ఐలు, పోలీసు సిబ్బంది సమక్షంలో కార్మికులకు పరీక్షలు నిర్వహించారు.మత్తు పదార్థాల నిర్మూలనలో ప్రజలు, యువత, విద్యాసంస్థలు, పరిశ్రమల యాజమాన్యాలు మరియు తల్లిదండ్రులు పోలీస్ శాఖకు సహకరించాలని తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., విజ్ఞప్తి చేశారు. "మత్తుకు దూరంగా ఉండండి -- భవిష్యత్తును కాపాడుకోండి" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు.మత్తు పదార్థాల వినియోగం వ్యక్తి ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా కుటుంబ వ్యవస్థను, సమాజ శాంతి భద్రతలను కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి విద్య, ఉపాధి మరియు వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించాలి. గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల నిర్మూలనకు తిరుపతి జిల్లా పోలీస్ శాఖ కట్టుబడి ఉంది. మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్లు 1972 (ఈగల్) లేదా 112 పోలీసులకు తెలియజేసి ప్రజలు సహకరించాలి. ప్రజల భాగస్వామ్యంతోనే 'డ్రగ్స్ ఫ్రీ తిరుపతి జిల్లా' లక్ష్యాన్ని విజయవంతంగా సాధించగలమని తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., పేర్కొన్నారు.

----------------




# రైల్వే ప్రాజెక్టులు, భూసేకరణ, జాతీయ రహదారులు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

## : జిల్లా కలెక్టర్ డా,, ఎస్. వెంకటేశ్వర్




తిరుపతి, జూన్ 02, మనం న్యూస్: రైల్వే ప్రాజెక్టులు, భూసేకరణ, జాతీయ రహదారులు నిర్మాణ పనులను,భూ సమస్యలు, రెవెన్యూ పీ.జీ.ఆర్.ఎస్, రిసర్వే, 22ఏ నిషేధిత జాబితా కేసుల పరిష్కారం, మాన్యువల్ రెవెన్యూ రికార్డుల డిజిటలీకరణ, పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ, త్వరితగతిన పూర్తి చేయాలని,రైల్వే ప్రాజెక్ట్ పనులు,శ్రీ సిటీ ఫేస్ -2, ఎల్ జి ఫేస్-2, కొల్లాడం, ఇరుగుళం, పెద్దేటిపాకం, రాళ్లకుప్పం, స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, రాయల్ ఎంఫిల్డ్, జాతీయ రహదారులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైపు లైన్ పనులు,ఏ డీబి రోడ్డులు, దుగ్గరాజపట్నం పనులు, కృష్ణపట్నం పోర్ట్, రైల్వే ప్రాజెక్ట్ పనులు, ఏపీఐఐసీ సంబంధించి శ్రీ సిటీలోని ఎల్జి కంపెనీకి సంబంధించి పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులపై సమీక్షా పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళిక భద్దంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు, జిల్లా రెవిన్యూ అధికారి జి. నరసింహులుతో కలసి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ సమీక్షా నిర్వహించి దిశా నిర్దేశం చేసారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మిని సమావేశ మందిరంలో రైల్వే ప్రాజెక్ట్ పనులు,రాయల్ ఎంఫిల్డ్ జాతీయ రహదారులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైప్ లైన్ పనులు, ఏపీఐఐసీ సంబంధించి దుగ్గరాజపట్నం పనులు, శ్రీ సిటీ ఫేస్ -2, ఎల్ జి ఫేస్-2,స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, అంశాలు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, ఏ డీబి రోడ్డులపై నిర్మాణ పురోగతి పనులపై జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో తిరుపతి, నెల్లూరు , చెన్నై నేషనల్ హైవే పి డి లు, రైల్వే ప్రాజెక్టు అధికారి వామన మూర్తి, సదరన్ రైల్వే అధికారి శశిభూషన్,నెల్లూరు ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఎల్. శివకుమార్, శ్రీ సిటీ జనరల్ మేనేజర్ భగవాన్,ఈ ఈ ఇరిగేషన్ సంబంధిత మండలాల తహసీల్దార్లు, కాంట్రాక్టర్లు,తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, తిరుపతి,శ్రీకాళహస్తి సూళ్లూరుపేట ఆర్డీఓలు, రామ్మోహన్, భానుప్రకాష్ రెడ్డి, దేవేంద్ర రెడ్డి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు భరత్ నాయక్, రోజ్ మాండ్, ఆర్ అండ్ బి ఎస్ ఈ రాజా నాయక్,ఎస్ ఈ పంచాయతీ రాజ్, ఎస్ ఈ, ఆర్డబ్ల్యూఎస్, విద్యుత్ శాఖ అధికారి ల్యాండ్ అండ్ సర్వే రికార్డ్స్ ఇంచార్జి రాంప్రసాద్, ఏపీఐఐసీ తిరుపతి జోనల్ మేనేజర్ విజయ్ భరత్ రెడ్డి, సంబంధిత తహసీల్దార్లు, డెప్యూటీ తహసీల్దార్లు , సెక్షన్ అధికారులు భాస్కర్, చైతన్య, భూసేకరణ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు......

# భక్తుల ఆరోగ్య భద్రతే టీటీడీ ప్రధాన లక్ష్యం- టీటీడీ అదనపు ఈవో



తిరుమల,జూన్ 02,మనం న్యూస్:

భక్తుల ఆరోగ్యం, ఆహార భద్రతకు టీటీడీ అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి తెలిపారు. తిరుమలలోని ఎస్వీ మ్యూజియం ఆడిటోరియంలో మంగళవారం, టీటీడీ ఆరోగ్య శాఖ,ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ, నెస్లే ఇండియా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఆహార భద్రత, పరిశుభ్రతలపై మూడు రోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా అదనపు ఈవో మాట్లాడుతూ తిరుమలకు ప్రతిరోజూ లక్షలాది మంది భక్తులు విచ్చేస్తున్న నేపథ్యంలో వారికి నాణ్యమైన, సురక్షితమైన ఆహారం అందించడం టీటీడీ బాధ్యత అని అన్నారు. ఆహార తయారీ, నిల్వ, పంపిణీ ప్రక్రియల్లో పరిశుభ్రత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ఇప్పటికే తిరుమలలో ఆహార భద్రత, పరిశుభ్రతపై పలు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించినప్పటికీ, వాటిని నిరంతరం కొనసాగించేందుకు ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు ఎంతో అవసరమని చెప్పారు. టీటీడీ అన్నప్రసాదంలో నాణ్యమైన ఆహార ప్రమాణాలను ఖచ్చితంగా పాటిస్తోందన్నారు. అదే రీతిలో తిరుమల లోని వివిధ హోటల్స్ కూడా ఉన్నత ఆహార ప్రమాణాలను పాటించాలని ఆదేశించారు. తిరుమలలో ప్రస్తుతం సుమారు 325 దుకాణాల్లో ఆహార విక్రయ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని, వాటిలో దాదాపు 1,300 మంది సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు. సంస్థల యజమానులు తమ సిబ్బందికి పరిశుభ్రత, ఆహార భద్రత ప్రమాణాలపై నిరంతరం అవగాహన కల్పించాలని సూచించారు.నెస్లే ఇండియా సంస్థ ఈ కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న వారికి గ్లోవ్స్, ఆప్రాన్, సబ్బులు, టోపీలు తదితర వస్తువులు ఉండే కిట్లను ఉచితంగా అందజేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా ఆహార విక్రయ కేంద్రాల్లో మరింత పరిశుభ్రమైన వాతావరణం ఏర్పడి భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు అందరూ కృషి చేయాలని అన్నారు.ఈ శిక్షణలో ఆహార భద్రతా ప్రమాణాలు, చట్టబద్ధ నిబంధనలు, వ్యక్తిగత పరిశుభ్రత, ఆహార నిర్వహణ విధానాలపై అవగాహన కల్పించి ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన తిరుమలలో పరిశుభ్రతను మరింత మెరుగుపరచడం, భక్తులకు సురక్షితమైన ఆహారం అందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అదనపు ఈవో తెలిపారు.


## విలేకరులు కావెలను

మనం

జనం కోసం అక్షర యజ్ఞం.

మనం తెలుగు దినపత్రికకు ఈ క్రింది మండలాల్లో విలేకరులు కావెలను

- శ్రీకాళహస్తి
- బుచ్చినాయుడుకండ్రిగ
- తొట్టంబేడు
- వరదయ్యపాల్యం
- సత్యవేడు
- వెంకటగిరి
- సూళ్లూరుపేట
- నాయుడు పేట
- రైల్వేకోడూరు
- చిట్వేల్
- తడ
- ఆర్.సి.పురం
- నగిరి
- పుత్తూరు
- రేణిగుంట
- తిరుచానూరు
- తిరుపతి రూరల్
- చంద్రగిరి
- ఏర్పేడు




బ్రాంచ్ మేనేజర్ : గాంధీ
91772 99979

## నక్కల కాలువను పట్టించుకోరా? తలపా దామోదరం రెడ్డి.

**శ్రీకాళహస్తి, జూన్ 03,మనం న్యూస్..**



పట్టణం 29వ వార్డులోని నక్కల కాలువ దుస్థితి ని నాయకులు, అధికారులు పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ నాయకులు తలపా దామోదర్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం కాంగ్రెస్ నాయకుల తో కలసి ఆయన కాలువను పరిశీలించారు.గత సంవత్సరం నిర్మించిన మురుగు కాలువ కారణంగా నక్కల కాల్వ వంతెన వద్ద వర్షాకాలంలో పడిన వర్షాల కారణంగా మట్టి కోతకు గురై గత సంవత్సరం నవంబర్ నెల లో వంతెన రిటర్నింగ్ వాల్ పూర్తిగా దెబ్బతిని నేడు వంతెన కూడా దెబ్బతిని కూలిపోయి స్థితికి చేరుకుందని తెలిపారు.గడిచిన కొన్ని నెలలుగా పలు ప్రభుత్వ శాఖలకు కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నోసార్లు విన్నవించుకున్న ఫలితం శూన్యం అని శ్రీకాళహస్తి పురపాలక శాఖ కమిషనర్ కి తెలియజేయగా వారు సానుకూలంగా స్పందించి త్వరితగతిన దెబ్బతిన్న వంతెన వద్ద నివారణ చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. త్వరితగతి న చర్యలు తీసుకుని వంతెనకు నష్టం వాటిల్లకుండా చూడాలని తీసుకోవాలని కోరారు.కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండలం అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, రేణిగుంట మండలం అధ్యక్షులు రాహుల్ రాయల్, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, ఏర్పేడు మండల నాయకులు మురళి రెడ్డి, జోసెఫ్, కృష్ణ సాయి, నాగరాజు, మహేష్, మాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు అన్న క్యాంటీన్ ప్రారంభం.

సత్యవేడు, జూన్ 02,మనం న్యూస్.




సత్యవేడు పట్టణంలో నూతనంగా నిర్మించిన అన్న క్యాంటీన్ భవనాన్ని బుధవారం ప్రారంభించనున్నారు సుమారు 61 లక్షలతో రూపుదిద్దుకున్న ఈ క్యాంటీన్ భవనంను స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ఇతర శాఖల ఉన్నతాధికారులు, టిడిపి నాయకులు సంయుక్తంగా కలిసి ప్రారంభిస్తారు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనాలు ఈ క్యాంటీన్లో అందుబాటులో ఉంటాయి సామాన్యులు,కడు నిరుపేదలు కూడా రుచికరమైన భోజనాలు చేసేందుకే ఈ క్యాంటీన్ ప్రారంభిస్తున్నారు.

### నీరుతక్కువ ఉపయోగించే వ్యవసాయ పద్ధతులను పాటించాలి. శివ నారాయణ.

పీలేరు జూన్ 2 మనం న్యూస్.



తక్కువ నీరు అవసరమయ్యే పప్పు ధాన్యాల పంటలను పండించాలని రైతులకు సూచించారు. అన్నమయ్య జిల్లా వ్యవసాయ అధికారి శివ నారాయణ మంగళవారం బోడుముల్లవారిపల్లి రైతు సేవా కేంద్ర పరిధిలోని చంద్రశేఖర్ రైతు పొలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ నినో వంటి బెట్ట పరిస్థితులను ఎదుర్కోవటానికి నీరు తక్కువ వినియోగించే వ్యవసాయ పద్ధతులను పాటించాలని తక్కువ నీటి అవసరమయ్యే పప్పు ధాన్యాల పంటలను పండించాలని ఈ ఖరీఫ్ లో 2026 సంవత్సరానికి వేరుశెనగ విత్తనాలు జనుము అవసరమైన రైతులు రైతు సేవా కేంద్రాల ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని ప్రభుత్వం అందించే సబ్సిడీలను ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీలేరు డివిజన్ ఏ డి ఏ కరుణాకర్ రెడ్డి, పీలేరు మండల వ్యవసాయ అధికారిని రమాదేవి, ఏఈఓ జహీర్ సిబ్బంది బిందు, శ్రీదేవి,అనిత సునీత రైతులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా గంగమ్మ జాతర.

ఏర్పేడు, జూన్ 02,మనం న్యూస్.



ఏర్పేడు మండలం మడిబాక గ్రామపంచాయతీ రాజులకండ్రిగ గ్రామంలో శ్రీ గంగ జాతరను అత్యంత వైభవంగా నిర్వహించారు.గ్రామ దేవత గంగమ్మ తల్లికి భక్తులు భక్తి శ్రద్ధలతో పూజలు చేసి,మొక్కులు చెల్లించుకుంటున్నారు. గ్రామస్థులు మణిరాజు,కడివెళ్ళ మల్లికార్జున్,రామకృష్ణమ రాజు, చెంగముని, శ్రీకాంత్,గుండ్రాజు మురళి రాజు,గ్రామస్తులు జాతరను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. మహిళలు ఈ జాతరలో అమ్మవారికి భక్తులు ప్రత్యేకంగా అలంకరించిన సారె, పసుపు, కుంకుమలు సమర్పించారు. జాతరలో భాగంగా స్థానిక యువకులు, భక్తులు వివిధ రకాల విచిత్ర వేషధారణలు ధరించి అమ్మవారిని ప్రసన్నం చేసుకున్నారు. గంగమ్మ జాతరతో గ్రామం లో పండుగ వాతావరణం నెలకొంది..

## శ్రీగురుదక్షిణా మూర్తికి అభిషేకాలు

శ్రీకాళహస్తి, జూన్ 02,మనం న్యూస్.



శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ఆలయం నందలి శ్రీ గురుదక్షిణ మూర్తి స్వామి వారికి మంగళవారం విశేష అభిషేకాలు,అలంకరణ లు చేశారు.స్వస్తిశ్రీ పరాభవ నామ సంవత్సర వైశాఖ తృతీయ మంగళవారము మూలా నక్షత్రము శుభలగ్నం ఉదయం 9.00 గంటల లో నవగ్రహములలో పంచమ గ్రహమైన శ్రీ గురు గ్రహము మిధున రాశి నుండి కర్కాటక రాశి లోనికి ప్రవేశించు సందర్భముగా ఈ విశేష పూజలు నిర్వహించార ు.ఉదయం 9.00 గంటలకు సంకల్పము, అష్టోత్తర శత శంఖాభిషేకము, నైవేద్యం దీపారాధన, అలంకారం దేవస్థానం ప్రధాన అర్చకులు కరుణాకర్ గురుకుల్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

### గిరిజనులకు మేలు చేసే ఆర్ఓపీఎఫ్టీ చట్టం -- 2006:కలెక్టర్ సుమిత్ కుమార్

చిత్తూరు, జూన్ 2 మనం న్యూస్ :




అటవీ భూములపై ఆధారపడి జీవిస్తున్న వారి మేలు చేసేందుకు 2026 సంవత్సరం లోపార్లమెంటు ఒక గొప్ప చట్టాన్ని తీసుకొచ్చింది. దేశంలోని మొదటిసారిగా అటవీ భూములు సాగు చేసుకుంటున్న వారి హక్కులను గుర్తించిన చట్టం ఇది. అదే ది షెడ్యూల్డ్ ట్రైబ్స్ అండ్ అదర్ ట్రెడిషనల్ ఫారెస్ట్ డ్వెల్లర్స్ (రికగ్నిషన్ ఆఫ్ ఫారెస్ట్ రైట్స్) యాక్ట్ --2006.అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు,మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని నాగార్జున వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోఆర్ఓఎఫ్టీఎఫ్, ఎఫ్ఆర్ఏ చట్టం,జిల్లా స్థాయి కమిటీ (ఆర్ఓఎఫ్ ఆర్) జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. గిరిజనులకు మేలు చేసే ఆరోపీఎఫ్టీ చట్టం -- 2006 తీసుకొచ్చిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు.సమీక్ష లో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ. రాజేంద్రన్, జిల్లా అటవీ శాఖ అధికారి సుబ్బరాజు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బంగారుపాళ్యం మండలం పరిధిలోని మూడు రెవెన్యూ నివాసాల కోసం ప్రతిపాదికలను పరిశీలించి కమిటీ ఆమోదం తెలపడం జరిగింది.ఈరోజు జరిగిన జిల్లా స్థాయి కమిటీ (ఆర్ఓఎఫ్ఆర్) ఆమోదించడం జరిగిందని తెలిపారు.ఈకార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ మరియూ సాంకేతిక అధికారులైన త్రివాసమూర్తి, పిఐయు ఈఈ నాగరాజు,ఎఇ నరసింహారెడ్డి, ఆర్అండ్ బి ఎస్ఇ సుదర్శన్ బాబు, అటవీ శాఖ రేంజ్ అధికారిపట్టాభి, జిల్లా స్థాయి కమిటీ సభ్యులు సుబ్రమణ్యంతదితరులు పాల్గొన్నారు.

## చౌడేపల్లి పిఎస్ లోబదిలీ అయిన పోలీసులకు ఘన వీడ్కోలు పలికిన సర్కిల్ ఇన్స్పెక్టర్ సబ్ ఇన్స్పెక్టర్.

చౌడేపల్లి జూన్ 2 మనం న్యూస్..

మండల కేంద్రమైన చౌడేపల్లి నుంచి బదిలీపై వెళ్తున్న ఆరుగురు పోలీసులను ఘనంగా సన్మానించారు వీడ్కోలు పలికారు పుంగనూరు రూరల్ సీఐ సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో ఎస్సై చిన్నరెడ్డప్ప ఆరుగురిని ఘనంగా సన్మానించారు చౌడేపల్లి మండలం అన్నమయ్య జిల్లాలో ఉండడంతో చిత్తూరు జిల్లాకు చెందిన ఈ ఆరుగురిని వారి జిల్లాకు బదిలీ చేశారు ఈ మేరకు ఎస్ఐ చిన్న రెడ్డప్ప వారందరని పూలమాలవేసి దుశ్శాలవాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు



# నవచేతన ఎఐ యాప్ ద్వారా 6 ఏళ్ల పిల్లల స్క్రీనింగ్‌పై . శిక్షణా కార్యక్రమం ప్రారంభించిన-కలెక్టర్ సుమిత్ కుమార్

చిత్తూరు జూన్ 2 మనం న్యూస్: నవచేతన ఎఐ యాప్ విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని డిఆర్ డిఎ కార్యాలయంలోని సమావేశ మందిరంలో. జిల్లా ఐసిడిఎస్ శాఖ ఆధ్వర్యంలో?చిన్నారుల సమగ్ర అభివృద్ధి, ఆరోగ్య స్థితిని మరింత సమర్థవంతంగా అంచనా వేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) ఆధారిత స్క్రీనింగ్ ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని కార్యక్రమం జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి వెంకటేశ్వరి తదితరులుపాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూక్షేత్రస్థాయిలో సిడిపిఓలు,సూపర్వైజర్లు అంగన్వాడి కేంద్రాలను తనిఖీలు చేయాలి?,6 సంవత్సరాల వయస్సు గల పిల్లల్లో ఎదుగుదల లోపాలు, పోషకాహార స్థితి,అభివృద్ధి మైలురాళ్లు,ఇతర ఆరోగ్య సంబంధిత సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమనీ తెలిపారు.అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా నిర్వహించే స్క్రీనింగ్ ప్రక్రియను మరింత




సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక యాప్‌తో పాటు ఆన్‌లైన్ ట్రాకింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు వెల్లడించారు. అంగన్వాడి టీచర్లు, వర్కర్లు, ఈ యాప్ పై అవగాహన కలిగిఉండాలని తెలిపారు.తల్లిదండ్రులకు విషయాన్ని సున్నితంగా, వారికి అర్థమయ్యే రీతిలో వివరించాలని అన్నారు. అనంతరం ఐసిడిఎస్ పిడి మాట్లాడుతూ నవచేతన' యాప్ -- 3 పద్ధతుల ద్వారా స్క్రీనింగ్:?అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా సేకరించిన సమాచారం ఆధారంగా "నవచేతన" అనే ప్రత్యేక ఎఐ యాప్ సహాయంతో పిల్లల ఆరోగ్య పరిస్థితిని విశ్లేషిస్తారని తెలిపారు. ఇందులో ముఖ్యంగా 3 పద్ధతుల ద్వారా పిల్లల సమగ్ర అభివృద్ధిని అంచనా వేయాలనియన్నారు.యాప్ ద్వారా చిన్నారుల శారీరక, మానసిక స్థితిని నేరుగా పరిశీలించడం, తల్లిదండ్రులు లేదా సంరక్షకులను అడిగే ప్రశ్నల ద్వారా సమాచారాన్ని సేకరించడం చేయాలన్నారు.నిర్దేశిత కిట్లను ఉపయోగించి పిల్లల సామర్థ్యాలను పరీక్షించడం జరుగుతుందన్నారు.?ఈ కార్యక్రమం కోసం 6 సంవత్సరాల పిల్లలను 9 విభిన్న దశలుగా విభజించారనీ, వయస్సు ఆధారంగా యాప్‌లో స్వయంచాలకంగా ప్రశ్నావళి రూపకల్పన జరుగుతుందన్నారు. దీని ద్వారా పిల్లల్లో ఉండే 21 రకాల వైకల్యాలు,ఎదుగుదల లోపాలను ప్రారంభ దశలోనే గుర్తించి, అవసరమైన వారికి తక్షణ వైద్య సేవలకు చేయడం జరుగుతుందన్నారు.ఈకార్యక్రమంలో డాక్టర్ చైతన్య, డాక్టర్ బి రాజేష్ కుమార్, సిడిపిఓలు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు

# నవచేతన స్క్రీనింగ్ కార్యక్రమంతో చిన్నారుల మానసిక ఎదుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి:జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

### పిల్లల మానసిక వికాసానికి నవచేతన కార్యక్రమం ఎంతో దోహదం చేస్తుంది:మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎం. గోపాల్ రెడ్డి

తిరుపతి, జూన్ 2, మనం న్యూస్:లి అంగన్‌వాడీ కేంద్రాలలో 0 నుండి 3 సంవత్సరాల లోపు పిల్లల ప్రారంభ మెదడు అభివృద్ధి కోసం అమలు చేస్తున్న నవచేతన కార్యక్రమాన్ని జిల్లాలో మరింత సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం తిరుపతి కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంశంపై రెండు రోజుల జిల్లా స్థాయి శిక్షణా కార్యక్రమాన్ని మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎం. గోపాల్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ..పిల్లలలో అభివృద్ధి లోపాలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నవచేతన ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా నిర్వహించే స్క్రీనింగ్






ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక యాప్‌తో పాటు ఆన్‌లైన్ ట్రాకింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు వెల్లడించారు. పిల్లల మెదడు అభివృద్ధిలో సుమారు 80 శాతం తొలి ఏడాదిలోనే, 90 నుంచి 95 శాతం వరకు రెండు సంవత్సరాల వయస్సు వచ్చేలోపే పూర్తవుతుందని పేర్కొన్నారు. ఈ దశలో అభివృద్ధి ఆలస్యం లేదా ఇతర సమస్యలను గుర్తించి జోక్యం చేసుకుంటే పిల్లల భవిష్యత్తుపై సానుకూల ప్రభావం చూపుతుందని తెలిపారు. స్క్రీనింగ్‌లో అనుమానాస్పద లక్షణాలు కనిపించిన ప్రతి చిన్నారిని జిల్లా ప్రారంభ జోక్య కేంద్రాలకు రిఫర్ చేసి, అవసరమైన సేవలు అందించనున్నట్లు చెప్పారు. పోషకాహారం, తల్లిదండ్రుల భాగస్వామ్యం, నిపుణుల సలహాలు వంటి చర్యల ద్వారా అనేక సమస్యలను ప్రారంభ దశలోనే అధిగమించవచ్చని వివరించారు. స్క్రీనింగ్ పరీక్షలు కేవలం ప్రాథమిక గుర్తింపుకోసమేనని, అవి నిర్ధారణ పరీక్షలు కావని అన్నారు. తల్లిదండ్రులకు విషయాన్ని సున్నితంగా, వారికి అర్థమయ్యే రీతిలో వివరించాలని అన్నారు. ఐసిడిఎస్ పి డి మాట్లాడుతూ.. 0 నుండి 6 సంవత్సరాల వయస్సు గల పిల్లలలో శారీరక మరియు మానసిక అభివృద్ధిని అత్యంత కచ్చితంగా అంచనా వేయడానికి ఈ నూతన ఎ ఐ-సాంకేతికత ఎంతగానో ఉపయోగపడుతుందని పిల్లల ఎదుగుదలలో ఏవైనా లోపాలు ఉంటే వాటిని ప్రాథమిక దశలోనే గుర్తించి, సత్వరమే తగిన చర్యలు తీసుకోవడానికి క్షేత్రస్థాయి అధికారులను సన్నద్ధం చేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓలు, మరియు సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు..

## సైబర్ నేరాలు, ఫోక్సో చట్టం పై అవగాహన

కలికిరి జూన్ 2 మనం న్యూస్ :



కలికిరి మండలం, కలికిరి మాదిగపల్లి గ్రామంలో మంగళవారం కలికిరి అఫ్రైడ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అనీల్ కుమార్ ఆధ్వర్యంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, అత్యాచారాలు, గృహహింస, సైబర్ నేరాలు, మైనర్ డ్రైవింగ్, మత్తుపదార్థాల వినియోగంపై గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మొబైల్, ఇంటర్నెట్ వినియోగదారులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు మైనర్ పిల్లల కు వాహనాలు ఇవ్వరాదని కోరారు. యువతకు డ్రగ్స్ మరియు గంజాయి వాడకం అత్యంత ప్రమాదకరమని సూచించారు మద్యం సేవించి వాహనం నడపడం వలన రోడ్డు ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. తమ మొబైల్ లో ప్రతి ఒక్కరూ శక్తి యాప్ ను ప్లే స్టోర్ నుండి డౌన్ లోడ్ చేసుకుని ఆపత్కాలంలో యాప్ నుండి రక్షణ పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో శక్తి టీం సభ్యులు రాజేష్ బాబు, శోభారాణి మరియు కలికిరి పోలీస్ స్టేషన్ సిబ్బంది కానిస్టేబుల్స్ విజయ్ కుమార్, వెంకటరమణ, బోదేష వలి, రాజా, ఉమెన్ పి.సి. సరస్వతి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గంగమ్మ జాతర్లకు వెంకన్న సారె సమర్పణ

.



తిరుపతి రూరల్ జూన్ 2 మనం న్యూస్:తిరుపతి రూరల్ మండలం పేరూరు పంచాయతీ హరిపురం కాలనీ, చెంచువారి కాలనీలలో జరుగుతున్న గంగమ్మ జాతర్లకు తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం నుంచి సారెను సమర్పించారు. ఆలయ కమిటీ సభ్యులు, చంద్రగిరి నియోజక వర్గం వైఎస్ఆర్‌సీపీ సమన్వయకర్త చెవిరెడ్డిమోహిత్‌రెడ్డి పట్టువస్త్రాలు అందజేశారు. ముందుగా హరిపురం కాలనీలోని నడివీధి గంగమ్మకు సారెను అందజేసి పూజలు చేశారు. అనంతరం చెంచువారి కాలనీలో అమ్మవారికి సారెను అందించారు. వెంకన్న ఆలయం నుంచి వచ్చిన సారెకు గ్రామపెద్దలు, జాతర నిర్వాహకులు సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రత్నమ్మ, పేరూరు మాజీ సర్పంచ్ దామినేటి కేశవులుతో పాటు స్థానిక పార్టీ నేతలు, కార్యకర్తలు వున్నారు.

## రైతులు ఇకెవైసి తప్పనిసరిగా చేయించాలి - జాయింట్ కలెక్టర్



చిత్తూరు జూన్ 2 మనం న్యూస్: రైతులందరూ తప్పనిసరిగా ఈ కె వైసీ చేసుకోవాలని చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.రాజేంద్రన్ తెలిపారు.మంగళవారం పెనుమూరు మండలం చార్వా గాని పల్లెలో జరుగుచున్న భూముల రీ సర్వేను చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్ ఆకస్మికముగా తనిఖీ చేశారు. భూ యజమానులతో మాట్లాడి గ్రౌండ్ ట్రూ తింగ్ సర్వే జరుగుచున్న పొలం వద్దకే వెళ్లి పరిశీలించారు.భూమి యజమానులకి నోటీసులు ఇచ్చారా అని తనిఖీ చేశారు.రైతులు తమ యొక్క పొలాల గట్లను చూపించి సర్వే చేయించుకోవాలని,నోటీసులు ఇచ్చిన తేదీనే హాజరై తొందరగా సర్వే పూర్తి కావడానికి సహకరించాలని కోరారు. జాయింట్ కలెక్టర్ ఎ.రాజేంద్రన్ వెంట పెనుమూరు మండల తాసిల్దార్ , మండల సర్వేయర్ ,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్లలో ఆహార పదార్థాలు తగినంత వడ్డించండి.

కమిషనర్ (ఎఫ్.ఏ.సి ) శారదా దేవి .





నగరంలోని అన్నా క్యాంటీన్లలో ఆహార పదార్థాలు వృధా చేయకుండా ప్రజలకు తగినంత వడ్డించాలని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్. ఏ. సి.) శారదా దేవి సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం సాయంత్రం నగరంలోని స్విమ్స్ కూడలి వద్ద ఉన్న అన్నా క్యాంటీన్ ను కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాత్రి భోజనం రుచి చూసి ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అన్నా కాంటీన్లను పరిశుభ్రంగా ఉంచాలని, నాణ్యమైన, పరిశుభ్రమైన భోజనాన్ని అందించాలని తెలిపారు. ఒక్కొక్కరు ఒక్క టోకెన్ మాత్రమే ఇవ్వాలని సూచించారు. ప్రజల నుండి ఎటువంటి పిర్యాదులు అందకుండా జాగ్రత్తగా శుభ్రమైన ఆహార పదార్థాలు అందించాలని తెలిపారు. అన్నా కాంటీన్లలో ఎటువంటి ఇబ్బందులు ఉన్నా మా దృష్టికి తెస్తే వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు.

## ఇంజనీరింగ్ పనుల పురోగతిపై టీటీడీ అదనపు ఈవో సమీక్ష

తిరుమల, జూన్ 02, మనం న్యూస్:

టీటీడీ అదనపు ఈఓ సి.హెచ్ వెంకయ్య చౌదరి మంగళవారం ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో తిరుమలలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను సమీక్షించారు.ఈ సమావేశం శ్రీ పద్మావతి అతిథి భవనంలోని సుధర్మ సమావేశ మందిరంలో జరిగింది. ఇందులో భాగంగా ఆయన సివిల్, ఎలక్ట్రికల్, వాటర్ వర్క్సుకు సంబంధించిన పనుల పురోగతిని సమీక్షించడంతో పాటు, కళ్యాణి చౌల్ట్రీస్ మరియు సీఆర్ఓ లకు సంబంధించిన డిజైన్లను కూడా పరిశీలించారు.తరువాత, ఎస్వీ మ్యూజియంకు సంబంధించిన అభివృద్ధి పనుల పురోగతిని కూడా ఆయన సమీక్షించారు. ఈ పనులన్నింటినీ నిర్దేశిత సమయం లోపల పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో టీటీడీ చీఫ్ ఇంజనీర్ సత్యనారాయణ, ఎస్ఈ వేణుగోపాల్, ఈఈలు శ్రీనివాసరావు, సుధాకర్, డీఈ ఎలక్ట్రికల్ చంద్రశేఖర్, డిప్యూటీ ఈఓ హెల్త్ మరియు చీఫ్ మ్యూజియం ఆఫీసర్ సోమన్ నారాయణ, డిప్యూటీ ఈఓ రిసెప్షన్ భాస్కర్, జీఎం ఐటీ వెంకటేశ్వర్లు నాయుడు, వీజీఓ సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# శభాష్ డాక్టర్ పవన్ కుమార్ నాయక్..

- భారతదేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము..
- కేంద్ర గిరిజన వ్యవహార శాఖ మంత్రి జువర్ ఓరం తో ముఖాముఖి భేటీ అయిన.
- మదనపల్లికి చెందిన డాక్టర్ బి పవన్ కుమార్ నాయక్..
- ఉపకార వేతనం కింద హార్టికల్చర్ లో పీహెచ్డీ పూర్తి చేసి.
- నేడు డాక్టరేట్ పట్టా స్వీకరించిన పవన్ కుమార్ నాయక్
- హర్షం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు చౌలమ్మ, శ్రీనివాసులు నాయక్.
- బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు..



మదనపల్లి, జూన్ 02,మనం న్యూస్.

మదనపల్లి పట్టణం, నక్కలదిన్నె తాండాకు చెందిన బి.పవన్ కుమార్ నాయక్ మంగళవారం(జూన్ 2)న ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము, కేంద్ర గిరిజన వ్యవహార శాఖ మంత్రి జువర్ ఓరం తో ముఖాముఖిగా భేటీ అయ్యారు. పవన్ కుమార్ నాయక్ హార్టికల్చర్ కి సంబంధించి పలు విషయాల పైన రీసెర్చ్ చేస్తున్నారు. ఇందులో భాగంగా రైతుల పండించే వివిధ రకాల వాణిజ్య పంటలకు సంబంధించి పవన్ కుమార్ పూర్తిస్థాయిలో పరిశీలన చేస్తున్నారు. ఉపకార వేతనం పథకం కింద పవన్ కుమార్ తన రీసెర్చ్ లో భాగంగా ఎన్నో విషయాలను తెలుసుకుంటూ రైతులకు ఉపయోగపడేలా ప్రయోగం చేసి పీహెచ్డీ పట్టాను పొందారు. ఈ పీహెచ్డీ పట్టాను పూర్తిచేసి ప్రతిభావంతుడిగా పవన్ కుమార్ నాయక్ ఎంపికయ్యారు. ఇందులో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, కేంద్ర గిరిజన వ్యవహారాల సంక్షేమ శాఖ మంత్రి జువర్ ఓరంతో పలు అంశాల్లో పీహెచ్డీ పూర్తి చేసిన గిరిజన, సుగాలి, బంజారా, చెంచు,ఇతర ఎస్టీ కులాలకు సంబంధించి విద్యార్థులతో వీరు ముఖాముఖి నిర్వహించి సంతోషంగా గడిపారు. వీరితో కలిసి ఈ విద్యార్థులు విందు భోజనంలో పాల్గొన్నారు. పీహెచ్డీ పూర్తి చేసిన విద్యార్థులను రాష్ట్రపతి, కేంద్ర గిరిజన వ్యవహారాల సంక్షేమ శాఖ మంత్రి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మదనపల్లిలోని నక్కలదిన్నె తాండాకు చెందిన పవన్ కుమార్ నాయక్ తల్లిదండ్రులు చౌలమ్మ, శ్రీనివాసులు నాయక్ తన కుమారుడు భారత రాష్ట్రపతి తో భేటీ కావడం సంతోషాన్ని ఇచ్చిందని కొనియాడారు. ఇతను విద్యార్థి దశ నుండే వ్యవసాయం పైన మక్కువ చూపేవారు. రైతులు పండించే వివిధ రకాల హార్టికల్చర్ కు సంబంధించిన పంటల పైన ఆసక్తి కనిపరిచేవారు. ముఖ్యంగా దేశంలోని వివిధ ప్రాంతాల్లో పండే బొప్పాయి, అరటి,నిమ్మ,దానిమ్మ, పనస, అల్ల నేరేడు, జామ, హార్టికల్చర్ లో ఏం కావాలిపవన్ కుమార్ నాయక్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు,స్నేహితులు శ్రేయోభిలాషులు శభాష్ అంటూ అభినందనలు తెలియజేశారు.

# టిటిడి విద్యాసంస్థల్లో అడ్మిషన్లకు సమగ్ర ఏర్పాట్లు

## మెరిట్, పారదర్శకత, జవాబుదారీతనంతో ప్రవేశాల నిర్వహణ : జేఈవో డాక్టర్ ఎ.శరత్

తిరుపతి(టిటిడి), జూన్ 02,మనం న్యూస్:

విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలనే సంకల్పంతో టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 33 విద్యాసంస్థల్లో 2026--27 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ల ప్రక్రియను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని టీటీడీ జేఈవో (వైద్యం, విద్య) డాక్టర్ ఎ.శరత్ అధికారులను ఆదేశించారు.మంగళవారం అలిపిరిలోని ఎస్వీబీసీ కార్యాలయం నుండి టీటీడీ డీఈవో వెంకటసునీల్‌తో కలిసి కళాశాలల ప్రిన్సిపల్స్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు.విద్యా వికాసమే సమాజ వికాసానికి పునాదిఈ సందర్భంగా జేఈవో డాక్టర్ ఎ.శరత్ మాట్లాడుతూ, ఆలయాల నిర్వహణతో పాటు విద్యా రంగానికీ సమాన ప్రాధాన్యతనిస్తూ టీటీడీ ఏడు దశాబ్దాలుగా విశిష్ట సేవలు అందిస్తోందన్నారు. తిరుపతితో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో విద్యాసంస్థలను విజయవంతంగా నిర్వహిస్తూ వేలాది మంది విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దుతోందని పేర్కొన్నారు. విద్య ద్వారా



యువతలో ఉపాధి అవకాశాలతో పాటు సామాజిక బాధ్యత, నైతిక విలువలు, ఉత్తమ వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతాయని వివరించారు.విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యంటీటీడీ విద్యాసంస్థల్లో ప్రవేశాల ప్రక్రియను మెరిట్, పారదర్శకత, జవాబుదారీతనం అనే మూడు ప్రధాన సూత్రాల ఆధారంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టామని జేఈవో తెలిపారు...అడ్మిషన్ల నిర్వహణ కోసం ప్రతి విద్యాసంస్థలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని, విద్యార్థులు మరియు తల్లిదండ్రులకు అవసరమైన మార్గదర్శకత్వం అందించేందుకు హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రవేశాల ప్రక్రియ పూర్తిగా మెరిట్ ఆధారంగా, పారదర్శకంగా జరగాలని స్పష్టం చేశారు.ఆన్‌లైన్ ఫీజులు -- స్పాట్ అడ్మిషన్లకు ప్రాధాన్యం కోర్సుల వారీగా సీట్ల లభ్యత, ఖాళీల భర్తీ, స్పాట్ అడ్మిషన్ల నిర్వహణ వంటి అంశాలపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. అడ్మిషన్ ఫీజులను పూర్తిగా ఆన్‌లైన్ విధానంలోనే స్వీకరించాలని, విద్యార్థుల సౌకర్యార్థం అవసరమైన సూచిక బోర్డులు, సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ప్రత్యేక విద్యాసంస్థలకు విస్తృత ప్రచారంశ్రీ వేంకటేశ్వర శిల్పకళాశాల, బాలమందిరం, బధిరుల పాఠశాల తదితర ప్రత్యేక విద్యాసంస్థల అడ్మిషన్లకు సంబంధించిన సమాచారాన్ని ప్రకటనలు, ఫ్లెక్సీలు, డిజిటల్ మరియు సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేసి ప్రతి విద్యార్థికి చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో టీటీడీ డీఈవో వెంకటసునీల్ పాల్గొనగా, వివిధ కళాశాలల ప్రిన్సిపల్స్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు......

# శ్రీకాళహస్తి సబ్ డివిజన్ లో మెగా గంజాయి టెస్టింగ్ కార్యక్రమం



శ్రీకాళహస్తి, జూన్ 02,మనం న్యూస్. శ్రీకాళహస్తి సబ్ డివిజన్ పరిధిలో, డీఎస్పీ నరసింహామూర్తి పర్యవేక్షణలో, తొట్టంబేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని కజారియా ఫ్యాక్టరీ వి-ఫార్మ్ పరిశ్రమల కార్మికులకు మెగా గంజాయి టెస్టింగ్ కార్యక్రమం నిర్వహించారు.ఎస్ఐలు, పోలీసు సిబ్బంది సమక్షంలో కార్మికులకు పరీక్షలు నిర్వహించారు.మత్తు పదార్థాల నిర్మూలనలో ప్రజలు, యువత, విద్యాసంస్థలు, పరిశ్రమల యాజమాన్యాలు, తల్లిదండ్రులు పోలీస్ శాఖకు సహకరించాలని తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు విజ్ఞప్తి చేశారు. "మత్తుకు దూరంగా ఉండండి -- భవిష్యత్తును కాపాడుకోండి" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు.మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్లు 1972 (ఈగల్) లేదా 112 పోలీసులకు తెలియజేసి ప్రజలు సహకరించాలి. ప్రజల భాగస్వామ్యంతోనే 'డ్రగ్స్ ఫ్రీ తిరుపతి జిల్లా' లక్ష్యాన్ని విజయవంతంగా సాధించగలమని తిరుపతి జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.నా 3,కాజారియా పరిశ్రమ వద్ద గంజాయి టెస్టింగ్

# అలిపిరి వద్ద దుకాణాలు కోల్పోయిన వారికి న్యాయం చేస్తాం:జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

తిరుపతి, జూన్ 02, మనం న్యూస్:

అలిపిరి ప్రాంతంలో తాత్కాలిక దుకాణాల తొలగింపుతో ఉపాధి కోల్పోయిన దుకాణదారులు మంగళవారం జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్‌ను కలిసి తమ సమస్యలను వివరించి, న్యాయం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రపంచం నలుమూలల నుండి ప్రతిరోజూ లక్షలాది మంది భక్తులు శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వస్తుంటారని, తిరుమలకు ప్రధాన ముఖద్వారమైన అలిపిరి ప్రాంతంలో భక్తుల రద్దీ ఎల్లప్పుడూ అధికంగా ఉంటుందని తెలిపారు.

అలిపిరి ప్రాంతంలో రహదారి పక్కన పెద్ద ఎత్తున తాత్కాలిక దుకాణాలు ఏర్పాటు చేయడం వల్ల భక్తుల రాకపోకలకు, వాహనాల సంచారానికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని చెప్పారు. అలిపిరి వద్ద కాలినడకన తిరుమలకు వెళ్లే భక్తుల కోసం ఏర్పాటు చేసిన లగేజీ కౌంటర్ కారణంగా కూడా ఈ ప్రాంతంలో భక్తుల రద్దీ మరింత పెరుగుతోందన్నారు.

అలిపిరి పరిసర ప్రాంతాలలో భారతీయ విద్యాభవన్, సైన్స్ సెంటర్, వేదిక్ యూనివర్సిటీ, వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఎన్‌సీసీ అకాడమీ, అరవింద్ కంటి ఆసుపత్రి, టాటా క్యాన్సర్ ఆసుపత్రి, జూపార్క్ తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రధాన మార్గం కావడంతో వాహనాల రాకపోకలు అధికంగా ఉండి ట్రాఫిక్ రద్దీ ఏర్పడుతోందని



పేర్కొన్నారు. ఈ పరిస్థితుల కారణంగా రోడ్డు ప్రమాదాలు కూడా చోటుచేసుకుంటున్నాయని తెలిపారు.

ఈ నేపథ్యంలో భక్తులకు, వాహన చోదకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు అటవీ శాఖ, పోలీసు శాఖ, నగరపాలక సంస్థ, రెవెన్యూ శాఖ సంబంధిత అధికారులు సంయుక్తంగా చర్చించి తాత్కాలిక దుకాణాలను తొలగించాలని నిర్ణయం తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు.

అయితే, దుకాణాల తొలగింపుతో ఉపాధి కోల్పోయిన వారిలో అర్హులైన వారికి ప్రత్యామ్నాయ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకునేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. బాధితుల సమస్యలను సానుభూతితో పరిశీలించి సాధ్యమైనంత మేరకు న్యాయం చేయడానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

# రమణా రెడ్డికి నివాళి అర్పించిన బొజ్జల బృందమ్మ.



తొట్టంబేడు, జూన్ 02,మనం న్యూస్. మండలం పెద్ద కన్నలి గ్రామం కు చెందిన "నాగోలు రమణ రెడ్డి మృతి చెందారు. వీరి భౌతికాయానికి శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి తోపాటు కనాలి ప్రతాప్ రెడ్డి నివాళులర్పించారు..

# రైలు పట్టాలపై గుర్తు తెలియని వ్యక్తి మృతి



తిరుపతి రైల్వే పోలీస్ స్టేషన్ పరిధి లో ఎస్ వి గోశాల కు ఎదురుగా రైలు పట్టాలపై అటువైపు వెళ్తున్న రైలు పట్టాలపై పడుకుని ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి వయసు సుమారు 25 సంవత్సరములు ఉండవచ్చును ఆత్మహత్య చేసుకున్న విషయం లోకో పైలట్ గా ఇచ్చిన సమాచారం మేరకు తిరుపతి రైల్వే స్టేషన్ సూపర్డెంట్ గారు పంపిన డెత్ మెసేజ్ పై తిరుపతి రైల్వే పోలీసులు కేసు నమోదు పరిచి మృతదేహాన్ని ఎస్ వి మెడికల్ కాలేజ్ మార్చురీకి తరలించి భద్రపరచడమైనది మృత్యున్న వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు ఎవరైనా గుర్తించిన ఎడల తిరుపతి రైల్వే పోలీస్ వారిని సంప్రదించగలరు 9247575618 9247575619

# మీ భద్రత -- మా బాధ్యత"

- ఒబులవారిపల్లి మండలం, గ్రామం నందు మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహణ.- సైబర్ నేరాలు, చైన్ స్నాచింగ్, కుటుంబ సమస్యలపై అవగాహన.
- అత్యవసర సేవల నెంబర్లు, శక్తి యాప్‌పై పోలీసుల సూచనలు.

- తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్ సుబ్బరాయుడు ఐపీఎస్., గారి ఆదేశాల మేరకు, "మీ భద్రత -- మా బాధ్యత" అనే థీమ్‌తో మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం ఈ రోజు ఒబులవారి పల్లి మండలం,˜.ఖశ్ఞు గ్రామం నందు నిర్వహించడం జరిగింది.- ఈ కార్యక్రమాన్ని ఒబులవారిపల్లి పోలీస్ స్టేషన్ వారు మండల అధికారులతో కలిసి సమన్వయంతో నిర్వహించగా,˜.ఖశ్ఞు గ్రామం మరియు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన మహిళలు సుమారు 250 మంది పాల్గొన్నారు.- ఈ కార్యక్రమానికి రైల్వే కోడూరు రూరల్ సీఐ, ఒబులవారిపల్లి ఎంపీడీఓ, ఒబులవారిపల్లి ఎస్ఐ, ప్రభుత్వ ఆసుపత్రి వైద్య అధికారులు మరియు వెలుగు అధికారులు హాజరయ్యారు.- అవగాహన కార్యక్రమంలో భాగంగా మహిళలు మరియు పిల్లలపై జరుగుతున్న నేరాలు, చైన్ స్నాచింగ్, సైబర్ నేరాలు, అలాగే పెరుగుతున్న కుటుంబ వివాదాలు, దాంపత్య సమస్యల కారణంగా కుటుంబ విభజన వంటి అంశాలపై అధికారులు విస్తృతంగా అవగాహన కల్పించారు. కుటుంబ విలువలను కాపాడుకోవడం, గృహ



సమస్యలను పరస్పర అవగాహనతో పరిష్కరించుకోవడం, పిల్లలకు మంచి అలవాట్లు మరియు నాణ్యమైన విద్య అందించడం ద్వారా వారి భవిష్యత్తును మెరుగుపరచుకోవాలని సూచించారు.- అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ సహాయం కోసం వెంటనే డయల్ 112 కు కాల్ చేయాలని మహిళలకు సూచించారు. అలాగే శక్తి యాప్ వినియోగం, దాని ద్వారా అందుబాటులో ఉన్న సేవల గురించి వివరించారు.

# వెంగళపల్లి పంచాయతీలోటమోటా చెట్లు ధ్వంసం రూ. 3 లక్షల ఆస్తి నష్టం.

చౌడేపల్లి జూన్ 2 మనం న్యూస్...



టమోటా చెట్లు ధ్వంసం చేసి రూ 3 లక్షల ఆస్తి నష్టం సంబంధించిన సంఘటన చౌడేపల్లి మండలంలో చోటుచేసుకుంది బాధితురాలు కథనం మేరకు... మండలంలోని వెంగళపల్లి పంచాయతీ దాసరయ్య గారి పల్లి చందన అంజలి కి గ్రామానికి సమీపంలో పొలం ఉంది ఆ పొలంలో ఎకరా వరకు టమోటా పంట సాగులో ఉంది రెండు రోజుల్లో తొలి విడత టమోటా ను



మార్కెట్కు తరలించాల్సి ఉంది అయితే గుర్తుతెలియని వ్యక్తులు సోమవారం రాత్రి టమోటా పొలంలో మద్యం సేవించి పొలంలో ఉన్న 5 వేల టమాటా మొక్కలను ధ్వంసం చేశారని బాధితురాలు వాపోయింది ఆరుకాలం శ్రమించి దాదాపు రూ 1.5 లక్షల వరకు ఖర్చు చేసి మార్కెట్కు తరలించే సమయంలో ధ్వంసం చేశారని మహిళా రైతు వాపోయింది ఈ మేరకు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపింది

# వెట్టి చాకిరీ, మానవ అక్రమ రవాణా కేసుల్లో సమన్వయంతో చర్యలు...

## బానిస కార్మిక వ్యవస్థ నిర్మూలన చట్టంపై అవగాహన సదస్సులో జిల్లా ఎస్పీ ఎస్. సతీశ్ కుమార్, ఐపీఎస్

జిల్లా పోలీసు కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం 'బానిస కార్మిక వ్యవస్థ నిర్మూలన చట్టం--1976'పై పోలీసు అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. రూరల్ అండ్ ఎన్విరాన్‌మెంట్ డెవలప్‌మెంట్ సొసైటీ (=ఙుఙూ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శ్రీ ఎస్. సతీశ్ కుమార్ గారు ఐపీఎస్ గారు, అడిషనల్ ఎస్పీ శ్రీమతి అంకితా సూరన ఐపీఎస్ గారు, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి రాజశేఖర్ గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ వెట్టి చాకిరీ, బాండెడ్ లేబర్, మానవ అక్రమ రవాణా వంటి సామాజిక దురాచారాల నిర్మూలనకు చట్టాలపై అవగాహనతో పాటు అన్ని శాఖల సమన్వయం, సమిష్టి కృషి అవసరమని పేర్కొన్నారు. బాధితులను గుర్తించి వారికి రక్షణ, న్యాయం, పునరావాసం కల్పించేందుకు పోలీసు శాఖ కట్టుబడి ఉందని తెలిపారు. మహిళలు, పిల్లలు, మానవ అక్రమ రవాణా, వెట్టి చాకిరీ వంటి సున్నితమైన అంశాలకు సంబంధించిన కేసుల విచారణలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (జఔఙ), వన్ స్టాప్ సెంటర్లు, రెడ్స్ గుర్తింపు పొందిన స్వచ్ఛంద సంస్థలు, సంబంధిత కమిటీలతో సమన్వయం చేస్తూ చట్టబద్ధంగా చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. బీఎన్ఎస్ సెక్షన్ 85, 498ఏ వంటి కేసుల విచారణలోనూ నిర్దేశిత విధానాలను తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు.

జిల్లాలో ఉపాధి కోసం విదేశాలకు వెళ్లే కొందరు వ్యక్తులు మోసాలకు గురవుతున్న సందర్భాలు ఉన్నాయని, అటువంటి పరిస్థితుల్లో బాధితుల రక్షణ కోసం భారత రాయబార కార్యాలయాలు, విదేశీ సంస్థలు, సంబంధిత ఏజెన్సీలతో సమన్వయం మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఎస్పీ గారు తెలిపారు.

**జిల్లాలో ఆత్మహత్యల నివారణకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికను .**

**రూపొందిస్తున్నట్లు కూడా వెల్లడించారు.**

అనంతరం ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ (×జీవీ) ఆఫ్టర్ కేర్ అధికారి ప్రియాంక, రెడ్స్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ భానుజా మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా, వెట్టి చాకిరీ, బాల కార్మిక వ్యవస్థ, సంబంధిత చట్టాలు, బీఎన్ఎస్ నిబంధనలు, కేసుల దర్యాప్తు విధానాలపై ప్రొజెక్టర్ ద్వారా ప్రజెంటేషన్ నిర్వహించి సీఐలు, ఎస్ఐలకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు, అడిషనల్ ఎస్పీ శ్రీమతి అంకితా సూరన ఐపీఎస్ గారు గారు, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి రాజశేఖర్ గారు, న్యాయవాది మహేష్ , సైబర్ క్రైమ్ సీఐ గోపీనాథ్ రెడ్డి , ఎయిర్పోర్ట్ సి ఐ బొజ్జప్ప, డీసీఆర్బీ సీఐలు లక్ష్మీకాంత్ రెడ్డి , నరేందర్ రెడ్డి , =ఙుఙూ ప్రతినిధులు, సీఐలు, ఎస్ఐలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.